క్లుప్తంగా

భిక్షపతికి శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారం



నార్కట్‌పల్లి : శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారానికి నార్కట్‌పల్లికి చెందిన రాధారపు భిక్షపతిని శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ –హైదరాబాద్ వారు ఎంపిక చేశారు. ఈ పురస్కారాన్ని ఈ నెల 22వ తేదీన బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇవ్వనున్నారు.

తాటి రమ్యకు డాక్టరేట్



చిట్యాల: మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన సౌమ్య విద్యామందిర్ కరస్పాండెంట్ తాటి రమ్య రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందింది. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(ఐఐసీటీ–సీఎస్ఐఆర్) పరిశోధన సంస్థలో 'రాపిడ్ అనలైటికల్ మెథడ్స్ ఫర్ ద సెలక్టివ్ ఎక్స్ట్రాక్షన్ అండ్ క్వాంటిటేటివ్ డిర్మినేషన్ ఆఫ్ కంటామినెన్ట్స్ ఇన్‌ఫుడ్ సాంపిల్స్ యూసింగ్ మైక్రో ఎక్స్‌ట్రాక్షన్ కపుల్డ్ విత్ ఎల్సీ, ఎల్సీ, ఎల్‌సీ– ఎమ్ఎస్–ఎమ్ఎస్' అనే అంశంపై చేసిన పరిశోధనకు ఆమె డాక్టరేట్‌ను పొందారు. ఆమె ఆ పరిశోధన సంస్థ ప్రొఫెసర్‌లు డాక్టర్ మోహన కృష్ణారెడ్డి, డాక్టర్ కె.సురేష్ బాబు పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేశారు.

అనంత పద్మనాభ స్వామి వ్రత పూజలు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో అనంత చతుర్దశి సందర్భంగా మంగళవారం అనంత పద్మనాభ స్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. 16 రకాల వంటలను స్వామివారికి నైవేద్యం సమర్పించి అనంతరం వాయినాలు సమర్పించారు. కార్యక్రమంలో చొక్కారపు మాధవి వెంకటేశ్వర్లు, రాధికా,రమా,నిర్మల పాల్గొన్నారు.

పోస్టులను భర్తీ చేయాలి

నాంపల్లి : ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సిలివేరు నారాయణ కోరారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌తో పాటు పలుగ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జింకల సత్యనారాయణ, వంత, వెంకటయ్య, శకరయ్య, నరేష్, చంద్రశేఖర్ ఉన్నారు.

మునుగోడులో గంట పాటు వైన్స్‌లు బంద్

మునుగోడు : మునుగోడులోని మూడు మద్యం దుకాణాలను మంగళవారం గంట పాటు బంద్ చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పలు మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి.. పర్మిట్ రూముల్లో ఉదయం సమయంలో మద్యం తాగనివ్వొదని సూచించారు. దీంతో తమ ఆదాయానికి గండి పడుతుందని.. మద్యం వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. ఎమ్మెల్యేను పర్మిట్ రూముల్లోకి తీసుకెళ్లమేంటని స్థానిక కాంగ్రెస్ నాయకులను నిలదీశారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే రూ.5లక్షలు జరిమానా

నాంపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే రూ.5లక్షల జరిమానా విధిస్తామని నాంపల్లి ఎస్ఐ శోభన్‌బాబు హెచ్చరించారు. మంగళవారం నాంపల్లి మండలంలోని తుమ్మలపల్లి, మేళ్లవాయి గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి 14 లీటర్ల మద్యం, 20 లీటర్ల సారాను పట్టుకుని, పలువురిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం వారిని తహసీల్దారు ఎదుట బైండోవర్ చేశామన్నారు.

దాడి కేసులో ఐదుగురికి జైలు శిక్ష

రామగిరి(నల్లగొండ): మహిళపై దాడి కేసులో ఐదుగురికి జైలుశిక్ష విధిస్తూ నల్లగొండ మొదటి అదనపు కోర్టు జడ్జి కె. శిరీష మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. నల్లగొండ మండలం కతాల్‌గూడకు చెందిన దండంపల్లి చంద్రకళ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమె బంధువులు ఇంట్లోకి వచ్చి తన పెద్ద కుమారుడు శంకర్‌ను చంపుతామని బెదిరించారు. శంకర్ ఇంట్లో లేకపోవడంతో చంద్రకళపై కర్రలతో దాడి చేసి ఇంట్లోని సామాను అంతా ధ్వంసం చేశారు. నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో చంద్రకళ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు దండంపల్లి సైదమ్మ, దండంపల్లి పరశురాం, దండంపల్లి పవన్‌కళ్యాణ్, బొడ్డు సైదులును కోర్టులో హాజరుపరిచారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. క్రిష్ణయ్య వాదనలో ఏకీభవించిన జడ్జి శిరీష ఐదుగురికి 21 నెలలు జైలుశిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ రూరల్ : ఉపాధి హామీ పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మేళ్లదుప్పలపల్లిలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ స్ఫూర్తిరెడ్డి, ఏపీఎం వినోద, సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా 'తెలంగాణ ప్రజా పాలన'

ప్రజాపాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. –సాక్షి నెట్‌వర్క్



నల్లగొండ : జెండాకు వందనం సమర్పిస్తున్న కలెక్టర్, ఇతర ఉద్యోగులు



నల్లగొండ: జాతీయ జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



నల్లగొండ : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా మేనేజర్ పాండురంగారావు



నల్లగొండ : జెండా ఎగురవేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకట్‌రెడ్డి తదితరులు



కేతేపల్లి : వందనం సమర్పిస్తున్న ఎంపీడీఓ



మునుగోడు : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ నరేందర్



చండూరు రైతు సేవా సహకార సంఘం కార్యాలంలో జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ సుష్మ



నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వీరేశం



కట్టంగూర్ : జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న తహసీల్దార్, ఇతర ఉద్యోగులు



నల్లగొండ : జెండా ఎగురవేస్తున్న టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగెళ్ల మురళి



చిట్యాల : జాతీయ జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి

న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

నల్లగొండ: మునుగోడు మండలం ఊకొండి గ్రామంలో వీఓఏగా బాధ్యతలు నిర్వహిస్తున్న తనను తప్పించి పాత వ్యక్తికే బాధ్యతను అప్పచెప్పే కుట్రలు చేస్తున్నారని, న్యాయం చేయాలని వీఓఏ చందపాక వసంత మంగళవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో వీఓఏగా పని చేసిన మేడి యాదయ్య నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీల్లో పని చేస్తున్నాడన్న ఆరోపణలతో 2022లో విధుల నుంచి తొలగించారని తెలిపారు. అప్పటి నుంచి సంఘ బంధం సభ్యుల తీర్మానం మేరకు వీఓఏగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని వివరించారు. ప్రస్తుతం తనను తొలగించే కుట్రలు జరుగుతున్నాయని వాపోయింది. విచారణ జరిపించి న్యాయం చేయాలని వేడుకుంది.

కాంగ్రెస్‌లో రజక సంఘం సభ్యుల చేరిక

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులతో పాటు వారి కుటుంబ సభ్యులు మంగళవారం నకిరేకల్‌లో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రజక సంఘం అధ్యక్షుడు గోలి భిక్షమయ్య, గోలి నరేష్, గోలి కృష్ణయ్య, రాములు, గోలి నర్సింహ, కంభంపాటి అంజనేయులు, గోలి అంజయ్య, బాలరాజు, మల్లేష్, శంకరయ్యతో పాటు మరో ముప్పయి కుటుంబాలున్నాయి. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, నాయకులు అంతటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే వీరేశం

లోక కల్యాణం కోసమే విశ్వకర్మ యజ్ఞం

నల్లగొండ టౌన్ : లోక కల్యాణం కోసమే విశ్వకర్మ యజ్ఞం నిర్వహిస్తున్నామని విశ్వకర్మ యజ్ఞనిర్వాహక కమిటీ అధ్యక్షుడు గుంటోజు బ్రహ్మాచారి అన్నారు. మంగళవారం విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భంగా పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహంలో యజ్ఞమహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లోజు సత్యనారాయణ, నాయకులు నామోజు లింగా, రాచకొండ గిరి, గొట్టిముక్కల సత్యనారాయణ, కన్నకంటి సత్యనారాయణ, రథం వెంకట రత్నాచారి, మురళీధరచారి, శివ కుమార్ వెంకటాచారి, కపిలవాయి జంగా చారి, విశ్వనాధుల రవి, బుచ్చి రామాచారి, మదనాచారి, చోళ్లేటి రమేష్, కొండోజు పుల్లయ్య, కొండయ్య, కూరెళ్ల వెంకటేశ్వర్లు, అద్దంకి లక్ష్మయ్య పాల్గొన్నారు

ఘనంగా విశ్వకర్మ జయంతి

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పట్టణ విశ్వ బ్రాహ్మణులు ఆధ్వర్యంలో మంగళవారం మంగళవారం విరాట్ విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహాయజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించారు. విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్, ఆలయ చైర్మన్ మోపురి చంద్రమౌళి, ప్రతినిధులు సిద్దోజు భిక్షమాచారి, తాటికొండ లక్ష్మయ్య, సంకోజు నారాయణ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకుండా ద్రోహం చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలే అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, పాల్గొన్నారు.

మునుగోడు: బీజేపీ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడులోని పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దర్శనం వేణు కుమార్, బొడిగే అశోక్ గౌడ్, పెంబళ్ల జానయ్య, మాదగోని నరేందర్ గౌడ్, కాసాల జనార్దన్ పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని చిట్యాల మున్సిపాలిటీ, పెద్దకాపర్తి గ్రామంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాలలో జాతీయ జెండాను ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, పెద్దకాపర్తిలో మండల అధ్యక్షుడు పోట్లపల్లి నర్సింహగౌడ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాలలో గుంటూరు నాగాచారి, పున్న విష్ణు, పోషబోయిన తిరుమలేష్ పాల్గొన్నారు.



మునుగోడు : బీజేపీ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న నాయకులు

గౌడకుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా నరసింహగౌడ్



మర్రిగూడ : గౌడకుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన నరసింహగౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రేసట్ల మల్లేష్ మంగళవారం హైదరాబాద్‌లో ఆయనకు నియామకపత్రం అందచేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం: సీఎం సహాయనిధిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి సూచించారు. శాలిగౌరారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 2.18 లక్షల చెక్కులను మంగళవారం తిరుమలరాయునిగూడెంలోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కర్రె సైదులు, వడ్లకొండ బిక్షం, వెంకన్న, కొండ నరేశ్, కూరం వెంకన్న, వడ్లకొండ నాగయ్య తదితరులుపాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం



నల్లగొండలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు



శాలిగౌరారంలో..

నల్లగొండ టూటౌన్: హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహం ఏర్పాటు చేయకుండా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం నల్లగొండలో తెలంగాణ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాలే శరణ్యారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కోఆప్షన్ సభ్యుడు కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, గున్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, గంజి రాజేందర్, షబ్బీర్, వెంకట్‌రెడ్డి, అంబటి ప్రణీత్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: సచివాలయం ముందు తెలంగాణతల్లి విగ్రహం ఏర్పాటు చేసే స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం చిత్తలూరు గ్రామంలో తెలంగాణతల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు దాసరి నతానియేల్, తేలుకుంట్ల శంకరయ్య, గిరగాని రవీందర్, వెంకన్న, తుంగ బిక్షం ,పరుశరాములు, సైదులు శంభయ్య పాల్గొన్నారు.

గణపయ్యకు వీడ్కోలు



కట్టంగూర్ : గణేశ్ శోభాయాత్రలో కట్టంగూర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు



నల్లగొండ : గణేశ్ శోభాయాత్రలో మానసవిహార్ కాలనీ వాసులు

ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నల్లగొండ టౌన్: ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మతోన్మాదం, కార్పొరేట్ సంస్థల కలిసి ప్రజలపై చేస్తున్న దాడులను ఎదుర్కోవాలన్నారు. బీజేపీ, ముస్లింలకు, హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించి చరిత్రకు వక్ర భాష్యాలు చెబుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల వీరారెడ్డి, మహ్మద్ సలీం, నర్సిరెడ్డి, మురళీధర్, సత్తయ్య, తుమ్మల పద్మ, కొండ అనురాధ, వెంకన్న, బిక్షం, సరోజ, నర్సింహ, సైదాచారి, అరుణ, పోలె సత్యనారాయణ, బొల్లు రవీంద్ర కుమార్, మహబూబ్ అలీ, రాములు, నగేష్, నరేష్, మధు పాల్గొన్నారు.

బీజేపీ సభలు ప్రజలను మోసం చేయడమే

నల్లగొండటౌన్: విమోచనం పేరుతో బీజేపీ సభలు పెట్టడం ప్రజలను మోసం చేయడమే అని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం ఆయన సీపీఐ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి ,లొడంగి శ్రావణ్ కుమార్ , పబ్బు వీరస్వామి,రమేష్, లెనిన్ ముత్యాలు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

చిట్యాల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిగా తీసుకుని యువత ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులుగౌడ్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయ కులు జిల్లా సత్యం బొడిగె బక్కశెట్టి, సీమ అంజ య్య, ఏర్పుల రాములు, జిల్లా లింగస్వామి, దుబ్బ విగ్నేష్, చెరుకు వెంకటేశం పాల్గొన్నారు.

చిట్యాల: కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగానే పది లక్షల ఎకరాల భూముల పంపిణీ జరిగిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి, బొంతల చంద్రారెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు.సభలో నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, అర్రూరి శ్రీను పాల్గొన్నారు.

కమ్యూనిస్టులే వారసులు

నకిరేకల్ : నాటి తెలంగాణ రైతంగా సాయుధ పోరాటనికి వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీల అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నకిరేకల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో అమరుడు కల్లు రాంచంద్రారెడ్డి స్మారక స్థూపం వద్ద మంగళవారం నివాళులర్పించి పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలోరాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, వెంకటయ్య పాల్గొన్నారు.

ముమ్మాటికీ విద్రోహదినమే

నకిరేకల్ : సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమేనని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్‌కుమార్ అన్నారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో మంగళవారం నిర్వహించిన విద్రోహదినం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, నాయకులు సిలివేరు జానయ్య, పజ్జూరు ఉపేంద్ర, అంబటి వెంకన్న, కుంభం వెంకటేషం పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : దోపిడీ వ్యవస్థ ఉన్నంత వరకు కమ్యూనిస్టులు పోరాడుతునే ఉంటారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటంలో సీపీఎం శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. మహాసభలో మండల పార్టీ కార్యదర్శి చెరుకు పెద్దులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, చింతపల్లి బయ్యన్న, ఎస్‌కె నన్నెసాబ్, మాజీ ఎంపీటీసీ చెరుకు నరసమ్మ ఉన్నారు.

తిప్పర్తి : వెట్టిచాకిరీని రద్దుచేయాలని జరిగిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సీపీఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం అన్నారు. అయన మంగళవారం మండల కేంద్రంలో పోరాట యోధులకు జోహర్లు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు భీమగాని గణేష్, పాకల శశిధర్, రొట్టెల జానయ్య, శరత్‌బాబు, యాదయ్య, నాగయ్య, లింగయ్య పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

కేతేపల్లి: అమరుల త్యాగాలు చిరస్మరణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని బొప్పారంలో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన పసునూరి వెంకట్‌రెడ్డి స్మారక స్థూపం వద్ద మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జ చినవెంకులు, నాయకులు సీహెచ్.లూర్దుమారయ్య పాల్గొన్నారు.



వారోత్సవాల ముగింపు సభలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



నల్లగొండ : సీపీఐ కార్యాలయంలో పతాకాన్ని ఎగురవేస్తున్న జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం